# అంతర్యాలు

రచన : శ్రీమతి కె. పార్వతి.

[ దుర్గమ్మ బిందెనిండా నీళ్లుముంచుకొని వస్తూ ఉంటుంది. దాదాపు 50 సంవత్సరాలుంటవి. కొద్దిగా ఉంటే గంపంత చేసే స్వభావం. ]

దుర్గమ్మ: ఏం వెంకాయమ్మ వదినా... నీకోరకు ఎంత సేపు ఎదురుచూచానమ్మా! చూచిచూచి రావేమోనని బయలుదేరాను... ఎందుకయిందేమిటి ఆలస్యము... అసలు వంటకూడా అయిందేమిటి?

వెంకాయమ్మ: (దుర్గమ్మ వంటిదే... కాని సాగక పోవటంతో అణిగిపోయిన విధవ) ఆఁ. అయినా వకటే కాకపోయినా ఒకటే! ఎంత చేసినా ఊరా... పేరా... నేనొక నిర్భాగ్యపుదాన్ని...

దుర్గమ్మ: అదేమిటి వదినా... కాపురానికి కోడలు వచ్చిన తరువాతకూడా నివే వంట చేయాలా? మీ కోడలు మంచిదేనే...

వెంకాయమ్మ: నోరు మూసికొని ఊరుకుంటే అందరు మంచివాళ్ళే... నోరు తెరచినప్పుడు వస్తుంది చిక్కు... అయినా నా కెందుకు... ఎవరెట్లు పోతే...

దు: అంతవరకూ వచ్చిందా... సరేగాని రాత్రికి పురాణానికి వస్తావా...

వెం: ఏమో వదినా... ప్రాప్తముండవద్దూ...అయినా నా మొఖానికి తోడు పురాణమా? మా కోడలు వప్పుకోవద్దూ... వస్తానమ్మా (అని చెరువుకు వెళ్తుంది)

దు: (మడితో ఉంటే మనమడు మధు తాకుతాడు) నీ కేమి రోగమురా... ముదరష్టపోడా... నీ నాలిక పీక (అని తిడుతుంది)

సీత: ఏమిటత్తయ్యా! ఎందుకు చిరాకు పడుతున్నారు...

దు: యిదుగో అమ్మాయి! అనవసరంగా జగడానికి రాకు... నిన్నేమనలేదు తెలుసా...

సీ: అదేమిటంటే! అట్లా అంటారు...

దు: అంటారు-అంటారు అనరా? అందరికి లోకువయి పోయాను. ఎవరినంటే ఏమిలాభముతే! వారాత అ ముసలి ముండాకొడుకు ఉంటే...

సీ: మామయ్య లేకపోతే మాత్రం నీకేమి తక్కువ అత్తయ్యా! నన్ను నీకూతురిలా భావించండి... అట్లా పరాయిగా మాట్లాడుతారా - చెప్పండి మీకేం కావాలో తెప్పిస్తాను...

దు: నీవెవతివే తెప్పించటానికి... నీకు లొంగుతాననే...

సీ: లొంగటమేముందత్తయ్యా! మీకు చెయ్యక ఎవరికి చేస్తాను... అత్తవైనా తల్లివైనా మీరేకదా? అట్లు అనకండి బాధకలుగుతుంది.

దు: ఎంత నంగనాచివే... బాధ... నేను బతికుండటమే నీకు బాధ !!!

(ఇంతలో రామం ఆఫీసు నుండి వస్తాడు...అమ్మ అంటే పడి చచ్చేరకం)

రా: (కుర్చిలో కూర్చుని) ఏయ్... సీతా...రా

సీ: (వచ్చి) పిలిచిరా... చెప్పండి ఏం కావాలి... అన్నంవార్చాం...

రా: ఏమిటి ఈ రోజు విశేషాలు...

సీ: ఏమిలేవండి...

(ఇంతలో సంచితో దుర్గమ్మ ప్రవేశిస్తుంది)

దు: అయ్యో... రాముడా... ఎంత గారాబంగా పెంచానురా నిన్ను... నిన్ను విడిచి పోవాల్సి వచ్చిందిరా...

రా: అదేమిటమ్మా... అలా అంటావు... ఏం జరిగిందేమిటి?

దు: ఇంకేముందిరా... ఈ యింట్లో నే బ్రతకలేనురా నాయినా... ఆ బ్రహ్మరాక్షసి ముందర?

(217 పేజి చూడుడు)

(176 పేజి తరువాయి)

రా: అసలు సంగతి చెప్పక... ఏమిటమ్మా ఈ రభస !

దు: అవునురా ? రభసగానే ఉంటుంది... (అని దీర్ఘాలు తీస్తూ) ఊరికే అన్నారా పెద్దలు - తల్లి విషం వెళ్ళాం బెల్లమని...

రా: (సరాసరి వంట యింటిలోకి వెళ్ళి సీతను కొడతాడు)

సీ: ఏమండి... నేనేం చేశానండి (అని దీనంగా కండ్లలో నీరు నింపుతుంది)

రా: అహో... పోయి క్షమాపణ వేడుకో...

సీ: (త్వరగావచ్చి) నా తప్పు మన్నించండి ... మీ రక్కడికి వెళ్ళకండి)—

దు: పోతే మాత్రము పోనిస్తారా... అన్నము పెట్టు... రారా రామూ......

♦ ♦ ♦

జానకి : అత్తగారూ... (బిగ్గరగా) ఓ అత్తగారు... చెముడేమిటండీమీకు... పిలిచి పిలిచి పిలిచీ మా గొంతు పోవాల్సిందే కాని మీరుమాత్రం రారు...

వెం: (భయపడుతూ) పిలిచావా...

జా: ఆ పిలిచాను...ఇంకా పిలవాలా... నీళ్లుతోడుతారా...

వెం: ఆఁ తోడుతా... రాండి...

జా: (స్నానాల గదిలో) అత్తగారు... ఒక మారిలా రండి... నేను మనిషినా లేక మీలాంటి మృగాన్ననుకున్నారా... బ్రతకటానికేనా ఈ వేడి...

వెం: చన్నీళ్లు పోస్తాను ఉండమ్మా (అని చన్నీళ్లు పోస్తుంది)

జా: అబ్బ ఈ చన్నీళ్ళకు యింత సేపాలస్యమా...నీకు బుద్ధిలేనట్లుందే...

వెం: అదేమిటమ్మా ! అట్లా అంటావు... ఎంత చెడ్డా... అత్తనుగదా...

జా: ఛీ! ఇంకా ఎదురుకూడా మాట్లాడుతున్నావా... ఛూ... అని తోస్తుంది

వెం: భగవంతుడా నన్నికనైనా తీసికెళ్ళాగా...

జా: (బిగ్గరగా) ఏమండీ ? వడ్డించండీ... త్వరగా... ఆకలేస్తోంది.

వెం: రామ్మా రా... వడ్డించాను.

(జానకి భర్త కేశవులూ భోంచేస్తుంటారు)

వెం: కూరలు బాగున్నాయామ్మా...

జా: ఆఁ మీ మొఖంలాగున్నాయి. చూడు పప్పులో ఉప్పులేదు. పచ్చడిలో కారంలేదు... నా ఖర్మ కొద్దీ దొరికారు... ఎన్నిసార్లు చెప్పినా అర్థమయితేగా...

కే: పోనిద్దూ .. రేపు నేను చేస్తాను చూడు వంట ! బాగుంటే రోజూ చేస్తాను...

జా: సరె... ఈరోజు సినిమాకు వెళ్ళాలి...టిక్కెట్టు తీసుకరండి.

కే: దేవిగారి ఆజ్ఞ... మరి డబ్బు

జా: నా పర్సులో 1 రూపాయి తీసికెళ్ళి ఒకటిక్కెట్టు తేండి... మీరు ఎనిమిదణాలకు వెళ్తారా ?

కే: సరె...




అన్ని నొప్పులకు

అమృతాంజనము